# ఘనంగా ఆదర్శ పాఠశాల/ కళాశాలలో బాలల దినోత్సవ వేడుకలు.

శాంతి దూత గా పేరుగాంచిన మహోన్నత వ్యక్తి జవహార్ లాల్ నెహ్రూ. ప్రిన్సిపాల్ మేకల రమేష్.



భూపాలపల్లి ,నవంబర్14(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల కళాశాలలో, నెహ్రూ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ మేకల రమేష్,మాట్లాడుతూ నెహ్రూ జన్మదినోత్సవాన్ని విద్యార్థిని విద్యార్థులు అందరూ బాలల దినోత్సవం గా జరుపుకుంటారు జవహర్లాల్ నెహ్రూ భారతదేశ మొదటి ప్రధానిగా స్వాతంత్రోద్యమ నాయకుడిగా చాచాజీ పండిత్ జిగా, ప్రాచుర్యం పొందాడు అదేవిధంగా రచయితగా పండితునిగా చరిత్రకారుడుగా,రాజకీయవేత్తగా భారతదేశంలో ప్రణాళిక వ్యవస్థ పంచశీల ఒప్పందం అలీన విధానము ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు నెహ్రూ గారికి, బాల బాలికలు అంటే అమితమైన ప్రేమ అభిమానం కలిగి శాంతి దూతగా ప్రసిద్ధి పొందాడు అనంతరం తమ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా బాలల దినోత్సవాన్ని జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నీలం రవీందర్,వెంకటేశ్వర్లు,శివ,రాజు,సమీరా,ఆయేషా, వాణి, ప్రసన్న, శ్రీకాంత్, ఎండి కలీం పాషా, చెబిరుద్దీన్, రామస్వామి, భాస్కర్, రాజేంద్రప్రసాద్, రాజు, సాగర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నర్సంపేట మెడికల్ కాలేజీలో డి ఈ సి జి, డి డి ఐ ఏ ఎల్ వై ఎస్ ఐ ఎస్ సీట్ల కోసం అప్లై చేసుకోండి.

**నర్సంపేట మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ దేవుల మోహన్ దాస్.**



నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 14తెలంగాణ రాష్ట్రం పారామెడికల్ బోర్డు హైదరాబాద్ వారి ఉత్తర్వుల ప్రకారం వివిధ పారామడికల్ కోర్సులకు గాని అడ్మిషన్ పొందడానికి దరఖాస్తులకు 30 10 2024 వరకు తేదీ వరకు ఉన్న గడువును ఈ నెల 20 11 2024 తారీకు వరకు పొడిగించినట్టు నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీలో అప్లై చేసుకోవచ్చు అని మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ దేవుల మొహం దాస్ తెలియజేశారు. డి ఈ సి జి, డి డి ఐ ఏ ఎల్ వై ఎస్ ఐ ఎస్ అభ్యర్థులు దరఖాస్తుతో పాటు అన్ని సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీసు స్వీయ ధ్రువీకరణతో జతపచ్చగలరని ప్రభుత్వ మెడికల్ కాలేజీ నర్సంపేట కాలేజీ ప్రిన్సిపాల్ పత్రికా ప్రకటనలో తెలిపారు. అప్లికేషన్లో తప్పుడు సమాచారం సంబంధిత సర్టిఫికెట్లు సమర్పించని యెడల అట్టి దరఖాస్తు తిరస్కరించబడుతుందని దరఖాస్తు ఫారం మరియు పూర్తి వివరాలకు టీజీపీఎంబి డాట్ తెలంగాణ డాట్ గౌట్ ఇన్ లో చేసుకోవాలని తెలిపారు.

## గిరిజన విశ్వవిద్యాలయం దిషముండా జయంతిని విజయవంతం చేయాలి.



ఖానాపురం నవంబర్ 14 వుదయం ప్రతినిధి. భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకరా ములుగులో జిల్లాలో నిర్వహించే గిరిజన విశ్వవిద్యాలయం దిషముండా జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాని విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుడు భూక్యా లకుపతి నాయక్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బిజెపి నాయకుడు మాట్లాడుతూ అభివృద్ధి పథంలో అగ్ర రాజ్యాల వరుసను భారత దేశాన్ని చేర్చిన ఘనత దేశ ప్రధాని నరేంద్ర మోడీదేనన్నారు. గిరిజన విశ్వవిద్యాలయం దిషముండ జయంతి సందర్భంగా హాజరవుతున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి, మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీర సీతారాంనాయక్, నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఖమ్మంపాటి ప్రతాప్ (పుల్లారావు) జిల్లా నాయకుడు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా 71వ సహకార ఉత్సవాలు.

జెండా ఆవిష్కరించిన ఉమ్మడి జిల్లా ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్.



ఖానాపురం నవంబర్ 14 వుదయం ప్రతినిధి.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణంలో 71 వ సహకార వారోత్సవాల సందర్భంగా సహకార జెండాను ఉమ్మడి జిల్లా ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతూ రామస్వామినాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వారం రోజులపాటు సహకార ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు చైర్మన్ తెలుపుతూ, ఆరుగలం కష్టపడి పంటలు పండించే రైతులను అన్ని రకాలుగా ఆదుకోవడమే సహకార సంఘాల ముఖ్య ఉద్దేశమని మండల రైతులకు చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ ఎల్ల బోయిన ఆంజనేయులు, సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, డైరెక్టర్లు వేములపల్లి సునీత, ఆబోతు అశోక్, మేకల కుమారస్వామి, జాడి అచ్యుతం, ఆన్నంనేని రవీందర్ రావు, స్టాఫ్ అసిస్టెంట్ మెరుగు రాజు, సిబ్బంది కడుగూరి వినయ్, కొమురయ్య, అశోక్, భీమయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పరిగి సబ్ జైలు ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.



వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం వుదయం (ప్రతినిధి ) దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో ప్రభుత్వ అధికారుల పైన జరిగిన దాడి కేసులో నిందితులు ఎవరైతే ఉన్నారో వారిని పరిగి సబ్ జైలుకు తరలించారు. జైల్లో ఉన్న నిందితులను పరామర్శించడానికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, తో కలిసి పరామర్శించిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి. ఈ పరామర్శించిన వారితోపాటు బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తడ్కల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

నారాయణఖేడ్,,నవంబర్14(వుదయం ప్రతినిధి): కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలోని బ్లూమింగ్ బడ్ పాఠశాలలో గురువారం జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



రాయపర్తి నవంబర్ 14 (వుదయం ప్రతినిధి): మండలం కాట్రపల్లి గ్రామంలో నవంబర్ 14 బాలల దినోత్సవం పురస్కరించుకొని అంగన్వాడి సెంటర్ II లో ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి లత బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవిలత మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని దేశ భవిష్యత్తు పౌరుల చేతిలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఎండి యాకుబి ,
ఆయా దేవమ్మ,తల్లులు భవాని రాధిక మునిత భవాని తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

### – డ్రగ్స్ రహిత సమాజంగా తీర్చిదిద్దాలి ...
### – ఎల్కతుర్తి సిఐ పులి రమేష్



ఎల్కతుర్తి నవంబర్ 14(వుదయం ప్రతి నిది) మత్తు పదార్థాలకు యువత విద్యార్థులు దూరంగా ఉండాలని వాటికి బానిసలు కావద్దని ఎలుకతుర్తి సీఐ పులి రమేష్, ఎస్సై గోదారి రాజ్ కుమార్ లు సూచించారు. చిల్డ్రన్స్ డే పురస్కరించుకొని ఎల్కతుర్తి పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక కార్మెల్ పాఠశాల విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణతో ఆకట్టుకున్నారు. అలాగే పలువురు విద్యార్థులు నల్ల రంగు దుస్తులతో 'సే నో టు డ్రగ్స్' ప్లకార్డులతో ప్రజలను ఆకర్షించారు. డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులు వేసిన నాటకం అందరినీ ఆకర్షించింది. చిల్డ్రన్స్ డే పురస్కరించుకొని పోలీసులు చిన్నారులకు పలు బహుమతులను అందించారు. అనంతరం ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ మాట్లాడుతూ డ్రగ్స్ అనేది సమాజానికి పట్టిన చీడపురుగు లాంటిదని, దానిని ఆదిలోనే నిర్మూలించాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. మత్తుకు బానిసై ఎంతోమంది యువత, విద్యార్థులు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ మత్తులో కొందరు అసాంఘిక కార్యకలాపాలకు కూడా పాల్పడుతూ తమ జీవితాలను బుగ్గిపాలు చేసుకుంటున్నారని తెలిపారు. కావున విద్యార్థులు మత్తు, మద్యం తదితర వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగించినట్లు, విక్రయించినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం మనమందరం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వినీత, హెడ్ కానిస్టేబుల్ విటల్, కానిస్టేబుల్ సారంగపాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ -3 పరీక్షలను విజయవంతంగా నిర్వహించేలా చీఫ్ సూపరింటెండెంట్లు పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





నల్లగొండ నవంబర్ 14(వుదయం ప్రతినిధి): ఈనెల 17, 18 తేదీలలో నిర్వహించనున్న గ్రూప్ -3 పరీక్షలను విజయవంతంగా నిర్వహించేలా చీఫ్ సూపరింటెండెంట్లు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గ్రూప్-3 పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్ ల పాత్ర కీలకమని ఆమె తెలిపారు. గ్రూప్ -3 పరీక్షల పై గురువారం ఉదయాదిత్య భవన్లో చీఫ్ సూపరింటెండెంట్ లకు ఏర్పాటుచేసిన శిక్షణ శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. శిక్షణ కార్యక్రమంలో చెప్పిన అన్ని విషయాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, పరీక్ష ముందు రోజు, పరీక్ష నిర్వహిస్తున్న రెండు రోజులు చేయాల్సిన పనులపై చెక్ లిస్టు రూపొందించుకొని, షెడ్యూల్ ప్రకారం ఎప్పుడు ఏం చేయాలో వాటిని తూ.చా తప్పకుండా, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షలు నిర్వహించాలని చీఫ్ సూపరింటిండెంట్ లతో అన్నారు. ముఖ్యంగా ఓ.ఎం.ఆర్ సీట్లు, కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ నిర్వహణ పై ఇన్విజిలేటర్లకు ముందే తెలియజేయాలని చెప్పారు. పరీక్షకు సంబంధించి అన్ని విషయాల పట్ల పూర్తి జాగ్రత్తగా ఉండాలని, పరీక్ష కేంద్రం వద్ద తప్పనిసరిగా తనిఖీ ఏర్పాట్లు చేయాలని, తనిఖీ లేకుండా అభ్యర్థులను పరీక్ష కేంద్రం లోపలికి పంపించవద్దని అన్నారు. జిల్లాలో గ్రూప్ -3 పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరింటిండెంట్లతో పాటు, అందరు కృషి చేయాల్సినదిగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే, శ్రీనివాస్, డిఆర్ఓ అమరేందర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి దశ్రు నాయక్ ,గ్రూప్ -3 పరీక్షల రీజినల్ కో-ఆర్డినేటర్లు డాక్టర్ ఉపేంద్ర, నాగరాజు, సహాయ రీజనల్ కో-ఆర్డినేటర్లు వాసుదేవ్, ప్రసన్నకుమార్ తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి జిల్లా అభివృద్ధికి కృషి చేద్దాం

### దిశ చైర్మన్, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్





జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 14( వుదయం ): ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి పని చేసి జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని దిశ చైర్మన్, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం చైర్మన్ ధర్మపురి అరవింద్ అధ్యక్షతన జరిగింది. జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ ప్రభుత్వ విప్ శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ ,అదనపు కలెక్టర్లు బిఎస్ లత, గౌతమ్ రెడ్డి లతో కలిసి చైర్మన్ కేంద్ర ప్రభుత్వం నుండి వివిధ శాఖలకు వచ్చే నిధులకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు నిశ్వర్ధపరంగా పనిచేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలను ఇవ్వడం జరుగుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. దిశ ప్రాముఖ్యతను గుర్తించి సమావేశంలో ప్రతిపాదించిన, చర్చించిన, పరిష్కార విషయాలను 3 మాసాలకు సమీక్షించుకోవలసిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలతో పాటు స్వచ్ఛ భారత్ కింద బాత్ రూమ్ లకు ప్రాధాన్యత కల్పిస్తూ కొత్త వాటికి ప్రతిపాదనలు ఇవ్వకుండా మరమ్మతులకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన సూచించారు. జగిత్యాల జిల్లాను స్మార్ట్ సిటీలో భాగం చేస్తామని హామీ ఇచ్చారు.ఇందులో భాగంగా సమావేశంలో అమృత్ పథకం , సమగ్ర శిక్ష అభియాన్ నేషనల్ హైవేస్ గ్రామీణ సడక్ యోజన నేషనల్ హెల్త్ మిషన్ ఆవాస్ యోజన సెంట్రల్ ఫండ్ ద్వారా వివిధ రోడ్లు ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ప్రోగ్రాం మెట్రిక్ స్కాలర్షిప్లు మల్టీ సెక్యులర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ లేబర్ డిపార్ట్మెంట్ మైనారిటీ స్కూల్ నేషనల్ లైట్ మిషన్ స్వచ్ఛభారత్ పీఎం సమ్మిది పై రివ్యూ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులను రైతులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని చైర్మన్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం వివిధ శాఖలకు మంజూరు చేసిన నిధుల వివరాలు ఆదేశించారు. స్వచ్ఛ భారత్ పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి, ఉపాధి హామీ, విద్యుత్ , మిషన్ భగీరథ, జాతీయ రహదారులు,తదితర అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో, డిఆర్డిఓ రఘువరన్, మున్సిపల్ చైర్మన్లు, ఆడువల జ్యోతి, మోరా హనుమాన్లు , వివిధ జిల్లా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో జాతరను జరుపుకోవాలి

### -మహబూబాబాద్ జిల్లా ఎస్పీ.సుదీర్ రాంనాథ్ కేకన్



మహబూబాబాద్ జిల్లా,నవంబర్ 14(వుదయం ప్రతినిధి) : ప్రశాంత వాతావరణంలో జాతరను జరుపుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ.సుదీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. గురువారం కందికొండ శ్రీ లక్ష్మి నర్సింహాస్వామి వారి జాతర బందోబస్త్ ఏర్పాట్లను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పరిశీలించారు. జాతర సమయంలో దొంగల పై, ఆకతాయిల పై నిఘా పెట్టాలి అని అధికారులకు సూచనలు చేసారు. ప్రశాంతమైన వాతావరణంలో జాతర జరుపుకోవాలని ఎస్పీ భక్తులకు సూచించారు. ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరుగకుండా చూడాలని ఎస్పీ అదికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తొర్రుర్ డిఎస్పీ కృష్ణ కిషోర్, మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్,ఎస్.బి ఇన్స్పెక్టర్ చంద్ర మౌళి, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్,సీరోల్ ఎస్. ఐ నగేష్ ఆర్. ఐ భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

